


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

బుధవారం,14 మే 2025
8 పేజీలు


## పెద్దాపురం నియోజకవర్గంలో

# రూ.13కోట్లతో ఎంఎస్ఎంఈ పార్క్

**- శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవి కుమార్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎమ్మెల్యే చిన్నరాజప్ప**



**పెద్దాపురం/పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన పెద్దాపురం ఏడీబీ రోడ్డు వద్ద ఏపీఐఐసీఆధ్వర్యంలో రూ.13కోట్లతో ఏర్పాటు చేయనున్న ఎంఎస్ఎంఈ పార్క్‌కు మంగళ వారం రాష్ట్ర రెవెన్యూ స్టేంపులు, రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా కలెక్టర్‌షణ్మోహన్,పెద్దాపురం శాసన సభ్యులు నిమ్మకాయల చిన్నరాజప్ప, కౌడా చైర్మన్ తుమ్మల రామస్వామి, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా శంఖుస్థాపన చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన సమావేశం



లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు భవిష్యత్తు తరాల కోసం ఆలోచించే నాయకుడన్నారు. ఉపాధి కల్పన తోపాటు ఆర్థికంగా రాష్ట్రాన్ని నెంబర్‌వన్‌గా నిలిపేందుకు ప్రతి కుటుంబానికి ఒక పారిశ్రామిక వేత్త అనే నినాదాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చారని ఆయన తెలిపారు. ప్రతి కుటుంబానికి ఒక పారిశ్రామిక వేత్తను తయారుచేయడం కోసమే ప్రతి నియోజకవర్గంలోనూ ఒక ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. గతంలో ప్రతి ఇంటికి ఒకఐటీ ఉద్యోగి అని చంద్రాబాబు పిలుపునిస్తే చాలా మంది ఎగతాళి చేశారని కానీ ఆ ఫలితాలను మనం గత 20 ఏళ్లలో చూశామన్నారు. విజన్-2047 ద్వారా స్వర్ణాంధ్ర సాధించాలంటే పారిశ్రామిక రంగంలోనూ ప్రగతి చాలా అవసరం మని, ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు కారణంగా ఉపాధి కల్పన జరగడమే కాకుండా ఆర్థికంగానూ రాష్ట్రం పరిపుష్టం అవుతుందన్నారు. పారిశ్రామిక వేత్తలుగా మారే యువతను ప్రోత్సహించేందుకు పెట్టుబడినిధిలో, విద్యుత్ బిల్లుల్లో తోపాటు అనేక అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున రాయితీలు అందిస్తోందని మంత్రి తెలిపారు.మరో రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ.. భారతదేశ ప్రధానంగా వ్యవసాయ రంగంపై ఆధారపడి ఉందన్నారు. వ్యవసాయ రంగంతో పాటు పారిశ్రామిక రంగంపై ఆధారపడెలా గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ మేకిన్ ఇండియా పిలుపుమేరకు స్థానికంగానే పరిశ్రమ స్థాపించి పదిమంది యువతకు ఉపాధి కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం

- తరువాయి 2లో..

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిట వరం..

**- మంత్రి దుర్గేష్**



**నిడదవోలు,మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయ నిధితో పేదలకు ఆరోగ్య భద్రత చేకూరుతుందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మంగళవారం నిడదవోలులోని తన క్యాంపు కార్యాలయంలో 23 మంది బాధితులకు రూ.19,18,415ల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులుపంపిణీ చేశారు.

ఇప్పటివరకు నిడదవోలునియోజకవర్గంలో 91మంది బాధితులకు 1 కోటి16లక్షల 53 వేల 394 రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ఓసీలు పంపిణీ చేశామని పేర్కొన్నారు. ఇటీవల కరెంట్‌షాక్‌తో మృతి చెందిన బాధిత కుటుంబాలకు సంబంధిత శాఖ ద్వారా రూ.5 లక్షల ఆర్థికసాయం ప్రత్యేకంగా అందించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ఎన్నికల సందర్భంగా ఇచ్చిన

# ప్రతి హామీనీ అమలు చేస్తున్నాం

**- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్**

**సామర్లకోట/పెద్దాపురం,మేజర్‌న్యూస్:** పెద్దాపురం నియోజకవర్గం సామర్లకోట మున్సిపాలిటీ బలుసులపేటలో నూతనంగా నిర్మించిన మండల తహసీల్దార్ కార్యాలయం, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమశాఖ సీడీపీవో కార్యాలయ నూతనభవనాలను మంగళవారం రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, శాసనమండలి సభ్యులు కర్రి పద్మశ్రీ, పెద్దాపురంశాసనసభ్యులు నిమ్మకాయల చిన్నరాజప్ప, కౌడా చైర్మన్ తుమ్మల రామస్వామి, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా రిబ్బన్‌కట్‌చేసి లాంచనంగా ప్రారంభించారు.ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ.. ఎన్డీఏకూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీనీ అమలు చేస్తున్నామన్నారు. ఆర్థికంగా భారంగా ఉన్న రానున్న రోజుల్లో సూపర్ సిక్స్‌లోని పథకాలను వరుసగా అమలు చేస్తున్నామని ఆయన వెల్లడించారు. తల్లికి వందనం, అన్నదాత



సుఖీభవ పథకాలను వచ్చేనెల్లోనే అమలుచేస్తాం అన్నారు.గత ప్రభుత్వంలో అంతాదోచుకోవడం, దాచుకోవడమే జరిగిందని మంత్రి అనగాని సత్య ప్రసాద్ విమర్శించారు.ప్రజలభూములను హరించేందుకు ల్యాండ్ టైట్లింగ్‌చట్టాన్ని తీసుకొచ్చారని అధికారం చేపట్టిన తొలిరోజే ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని రద్దు చేస్తు గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంతకం చేశారని ఆయన తెలిపారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహించాల్సిన రీసర్వేను గత వైసీపీ నాయకులు స్వప్రయోజనాల కోసం తప్పుల తడకగా మార్చారని

- తరువాయి 2లో..

## భూముల పరాయీకరణ,

# పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనుల, భూ సేకరణ ప్రక్రియ పురోగతిపై సమీక్షించడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పేర్కొన్నారు. స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో విమానాశ్రయ,దక్షిణమధ్యరైల్వే, జాతీయ, రాష్ట్ర రహదారులు, పురపాలక, బిసిసంక్షేమశాఖలపరాయికరణ భూముల అంశంపై రెవిన్యూ, సమన్వయశాఖల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ, జిల్లాలో రహదారుల అభివృద్ధి,సంక్షేమ,భవనాల,ఇతరనిర్మాణాలకు చెందిన 27 భూసంబంధ అలీనేషన్ ప్రక్రియ, ప్రస్తుత యదార్థ స్థితిపై ప్రాజెక్ట్‌వారీగా సమీక్షించడం జరిగిందని తెలిపారు. భూముల పరాయీకరణ కోసం ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు,అందుకు అనుగుణంగాతగిన అనుమతులు పొందాల్సి ఉంటుందన్నారు.ఆయా భూముల పరాయీకరణకి చెంది కొవ్వూరు డివిజన్‌లో 14 ,రాజమండ్రి డివిజన్‌లో 13 ఉన్నాయని అధికారులు



తెలియ చేశారు. రజానగరం పెద్దాపురం ఏడీబి రహదారి,దక్షిణమధ్య రైల్వేకు చెందిన కాపవరం, జేగురుపాడు, మార్కొండాపాడు, నిడదవోలు, సింగవరం, శెట్టిపేట, ఆర్అండ్‌బికి చెందిన నిడదవోలు, కొవ్వూరు మున్సిపాలిటీ పరిధిలో మురుగునీరు శుద్ధి కేంద్రం, గంగోలు, సాగిపాడు,

- తరువాయి 2లో..

# అమర జవాన్ మురళి నాయక్‌కు జానకిరామ్ నివాళులు



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా కాశ్మీర్ సరిహద్దుల్లో పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధం నందు అమరుడైన వీర జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి కర్ణాటక నగర ప్రముఖ మెకానికల్ ఇంజనీర్ పాలూర్ జానకిరామ్ నివాళులు అర్పిం చారు. శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లి తండాలో నీ మురళి నాయక్ నివాసానికి వెళ్లివారి కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. అగ్ని వీర్ మురళి నాయక్ చూపిన ధైర్య సాహసాలు నేటి యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందని, దేశభక్తితో పాటు యువత కర్తవ్యాన్ని కూడా ప్రభోధిస్తుందని జానకిరామ్ అన్నారు. పుత్రశోకములో ఉన్న తల్లిదండ్రులతో కొద్దిసేపు మాట్లాడి వారి ఇరువురు ను నూతన శాలువాతో సత్కరించి దేశానికి మీరు అందించిన పుత్రరత్నం నేడు భారతావనికే ఆదర్శ యువకునిగాను దేశభక్తి పట్ల యువత నడుచుకోవడం కర్తవ్యం అని నిరూపించారని జానకిరామ్ భక్త్యాంజలి ఘటించారు. అనంతరం మురళి నాయక్ ను ఖననం చేసిన స్థలానికి వెళ్లి శ్రద్ధాంజలి ఘటిస్తూ మిత్రులతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించి జై భారత్ మురళి నాయక్ అమర్ హై అంటూ నినాదాలు చేశారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా పాకిస్తాన్ కు సరైన గుణ పాఠం నేర్పించడంలో భారత ప్రధాని నరేంద్ర మోడీతో పాటు భారత సైన్యం తీసుకున్న నిర్ణయాలను యావత్తు భారతీయులు ముక్తకంఠంతో మద్దతు పలకడమే కాక ఎటువంటి చర్యలు తీసుకున్న మీ వెంట మేము ఉన్నామని వెలుగొత్తి చాటడం గొప్ప విషయంగా జానకి రామ్ ప్రస్తావించారు. .ఈ సందర్భంగా మురళి నాయక్ వీర మరణం పట్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న సహాయక చర్యలు ప్రశంసనీయమని కొనియాడుగుతూ వీర మరణం పొందిన వీర జవాను తాలూకు ప్రత్యేక స్మారక భవనాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిలో ఏర్పాటు చేస్తే రానున్న తరానికి స్ఫూర్తిదాయకంగా ఉంటుందని జానకిరామ్ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కుప్పం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాలూర్ భీమసేనరావు, పలమనేర్ బాలాజీ, సూపర్ బజార్ విశ్రాంతి, అధికారి పాలూర్ మోహనకృష్ణ, బెంగళూర్ నగరంలో ప్రముఖ ఆడిటర్ పాలూర్ శ్రీనివాసమూర్తి తదితరులు నివాళులు అర్పించినవారిలో ఉన్నారు.

# జి ఓ3 పునరుద్ధరణ చర్యలను స్వాగతిస్తున్నాం


**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** జిఓ3 పునరుద్దరణ చర్యలను స్వాగతిస్తున్నామని, ఏ.పిరాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి తరపున ధన్యవాదాలు తెలియజేశారు. వెంటనే ట్రైబల్ అడ్వైజరీ కమిటీ ఏర్పాటు చేయాలని, ఏజెన్సీ ఉద్యోగ నియామకాల చట్టం చేయాలని ఆదివాసీ జేఏసీ రంపచోడవరం డివిజన్ కమిటీ ప్రతినిధులు డిమాండ్ చేశారు.అమరావతిలో జరిగిన రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యోగాలు వందశాతం స్థానికగిరిజనులకే కేటాయించడానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేస్తూ, 2000 సంవత్సరంలో అధికారంలో ఉన్నటిడిపి ప్రభుత్వం గిరిజన ప్రయోజనాల కోసం 3జీఓని రూపొందించి, ఏజెన్సీ ఉద్యోగాలు స్థానిక ఆదివాసీల కేటాయించామని, న్యాయ సమీక్షలు 3జీవో రద్దయిం దని, గిరిజనుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, 3జిఒ పునరుద్ధరణకుచర్యలుచేపడుతున్నామనిప్రకటించడాన్ని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఏసి స్వాగతిస్తు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని వెంటనే ట్రైబల్ అడ్వైజరీ కమిటీ ఏర్పాటు చేయాలని, అనంతరం 3జీవో పునరుద్ధరణ లో భాగంగా వెంటనే ఏజెన్సీ నియామకాల చట్టాన్ని రూపొందించాలని, ప్రస్తుత మెగా డిఎస్సి నుండి ఏజెన్సీ ఉద్యోగాలను మినహాయించి, ఏజెన్సీ నియామకాల చట్టం రూపొందించిన అనంతరం, ప్రత్యేక ఏజెన్సీ డీఎస్సీ ని చేపట్టాలని డిమాండ్ చేశారు. ట్రైబల్ అడ్వైజరీ కమిటీని ఏర్పాటు చేసి, ఏజెన్సీ ఉద్యోగ నియామకాల చట్టాన్ని రూపొందించి ప్రత్యేక ఏజెన్సీ డీఎస్సీ ని చేపట్టే అంతవరకు ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ ఉద్యమ కార్యాచరణని కొనసాగిస్తుందని తెలియజేశారు. ఉద్యమ కార్యాచరణలో భాగంగా ఐటిడిఏ కేంద్రాలలో రిలే నిరాహార దీక్షలు, స్థానిక ప్రజాప్రతినిధులకు విన్నపాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ జేఏసీ నాయకులు కంగల శ్రీనివాసు, మద్దేటి జగన్నాథ రెడ్డి, కడబాల రాంబాబు, దుర్గ, మట్ల కృష్ణా రెడ్డి, కుంజం అగ్గిదొర, కారం రామన్నదొర, మడకం ప్రసాద్, చవలం శుభకృష్ణ, కత్తుల రమణారెడ్డి, పొడియం శ్రీనుబాబు, పండ పవన్ కుమార్, సంఘ నాయకులు పాల్గొన్నారు.

# జీవవైవిధ్య సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం పురస్కరించుకొని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య మండలి ఆధ్వర్యంలో కాకినాడ అర్బన్ మరియు రూరల్ మండలాల స్థాయిలో "ప్రకృతితో సామరస్యం మరియు సుస్థిర అభివృద్ధి" అనే అంశంపై చిత్రలేఖనం మరియు వ్యాసరచన పోటీలు మంగళవారం నాడు జిల్లా కేంద్ర గ్రంథాలయం, కాకినాడలో నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో విభిన్న పాఠశాలల నుండి 94 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బాలవేదిక కన్వీనర్ నోరి బలరామకృష్ణ మాట్లాడుతూ, జీవవైవిధ్య సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలనీ, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఉప గ్రంథాలయాధికారి ఇన్‌ఛార్జ్ కె.కిషోర్ మాట్లాడుతూ, భవిష్యత్ తరాల కోసం పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ ప్రాంతీయ సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావుమాట్లాడుతూ, విద్యార్థుల్లో జీవవైవిధ్యంపై అవగాహన పెంపొందించేందుకుఈపోటీలురాష్ట్ర జీవవైవిధ్య మండలి సభ్య కార్యదర్శిపి.రామకృష్ణ అధ్వర్యంలో నిర్వహించబడ్డాయని తెలి పారు. ఈకార్యక్రమంలోవిశ్రాంతఉపాధ్యాయులు బి.సూర్యనార యణ, సినియర్ అసిస్టెంట్ ఎల్.వెంకటేశ్వరావు,ప్రముఖ ఇంద్ర జాలకుడు వి.ఎస్.వి రమణమూర్తి,గ్రంథాలయ సిబ్బంది యన్. రాజు, కె.ప్రియదర్శిని, జి.దుర్గప్రసాద్, ఎ.వి.ఎన్.నాగేంద్ర కుమార్, వి.అరుణ, టి.వీర్రజు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష అదనపు పథక సమన్వయ అధికారిగా జి.మమ్మీ బాధ్యతలు స్వీకరణ



**అమలాపురం, మేజర్ న్యూస్ :** డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా సమగ్ర శిక్షా అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్‌గా జి.మమ్మీ నియామకం పొందారు. ఇప్పటి వరకు జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ షేక్ సలీం బాషా ఏపీసీగా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ప్రస్తుతం పూర్తి స్థాయిలో ఏపీసీగా మమ్మీని నియమిస్తూ సమగ్ర శిక్షా స్టేట్ ప్రాజెక్టు డైరెక్టరు శ్రీనివాసరావు ఉత్తర్వులు ఇచ్చారు. ఏపీసీగా మమ్మీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం మంగళవారం ఆమె జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి, జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ షేక్ సలీం బాషాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏపీసీ మమ్మీ మాట్లాడుతూ సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో జరుగుతున్న పథకాలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

## పెద్దాపురం నియోజకవర్గంలో రూ.13కోట్లతో ఎంఎస్‌ఎంఈ పార్క్

మొదటిపేజి తరువాయి

అన్ని నియోజకవర్గాల్లో పెద్ద ఎత్తున ఎంఎస్‌ఎంఈ పార్కులు నిర్మాణం చేపడుతుందని రాష్ట్ర మంత్రి తెలిపారు.జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ కాకినాడజిల్లాలో ఏడుఅసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసే ఎంఎస్‌ఎంఈ పార్కులలో పెద్దాపురం నియోజకవర్గంలో ఏర్పాటు చేసే ఎంఎస్‌ఎంఈ పార్కు అతిపెద్దదన్నారు. సుమారుగా 29 ఎకరాల్లో రూ.13కోట్ల వ్యయంతో ఈ పార్కు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈపార్కును ఫ్లాట్లుగా విభజించి పరిశ్రమ స్థాపనకు అవసరమైన రోడ్లు, విద్యుత, నీరు వంటి ఇతర వసతులు అన్ని ఈ ఎంఎస్‌ఎంఈ పార్కు లో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ పార్కును రానున్న సంవత్సరకాలంలో నిర్మాణ పనులు పూర్తి చేసుకుని అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చిన్నరాజప్ప మాట్లాడుతూ పెద్దాపురంలో 29 ఎకరాల విస్తీర్ణంలో ఎంఎస్‌ఎంఈ పార్క్ ఏర్పాటు కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ పార్కు ద్వారా 5 వేల మంది యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందుకోవచ్చు అని ఆయన తెలిపారు. సూక్ష్మ, చిన్న, మధ్య పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చి రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదుపాయాలని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు.కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజా, పెద్దాపురం ఆర్డీవోకె.శ్రీరమణి,ఏపీఐఐసీజోనల్‌మేనేజర్ ఎం.రమణా రెడ్డి,డీఎల్డీవో కెవిన్వీ.ప్రసాద్ రావు,అధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీనీ అమలు చేస్తున్నాం

మొదటిపేజి తరువాయి

ఎద్దేవా చేశారన్నారు. వందల కోట్ల రూపాయలు ఖర్చుచేసి సర్వే రాళ్లపై, పాస్ పస్తకాలపైజగన్‌బొమ్మవేశుకున్నారన్నారు. పేదల నోటి దగ్గర అన్నాన్ని లాగేసుకునేలా ఎన్టీయార్ క్యాంటీన్లనుమూసేశారని మంత్రి గుర్తు చేశారు.అన్ని గుర్తుపెట్టుకునే సైకోపాలనకు ప్రజలు బుద్ధి చెప్పారన్నారు. కూటమిప్రభుత్వం ప్రజల అకాంక్షలకు అనుగుణంగా పని చేస్తోందని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాలకు సమ ప్రాధాన్యతనిస్తూ పరిపాలన అందిస్తుందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి నేటికీ పది మాసాలు అయిందని సుమారుగా సంవత్సరానికి 30 వేల కోట్ల రూపాయలు పింఛన్ల పంపిణీకే వ్యచ్చిస్తుందని, మరోపక్క రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆర్ అండ్ బీ రోడ్లుకు దాదాపుగా రూ.800 కోట్లతో టెండర్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తమ శాఖ నుంచి, నాబార్డ్ నుంచి రూ.400 కోట్లు పంచాయతీ రహదారులు మంజూరు చేశారన్నారు. ఇతర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తుందని మంత్రి తెలిపారు. ప్రధానంగా నేడు పెద్దాపురం నియోజవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయడం జరిగిందని సామర్లకోట ప్రాంతంలోని లో ఓల్టేజితో సమస్యను పరిష్కరించేందుకు సబ్ స్టేషన్ ను మంజూరు చేసి శంఖుస్థాపన చేయడం జరుగుతుందని మంత్రి రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా రెవిన్యూ అసోసియేషన్ సభ్యులు, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్ మల్లి బాబు, కె.శ్రీరమణి ఇతర రెవెన్యూ సంఘాల నాయకులు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ను ఘనంగా సత్కరించారు. తొలుత సామర్లకోట మున్సిపాలిటీ బులుసుపేటలో ఉన్న డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర మంత్రులు అనగానే సత్యప్రసాద్ గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే చినరాజప్ప ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్ మల్లి బాబు, కె.శ్రీరమణి, డీఎల్డీవో కెవిన్వీ.ప్రసాద్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజా, ఐసీడీఎస్ పీడీ కె.విజయ కుమారి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## భూముల పరాయిూకరణ, పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష

మొదటిపేజి తరువాయి

దొండపూడి, కరగపాడు, పట్టిసీమ కొవ్వూరు జాతీయ రహదారి, బిసి సంక్షేమ భవనాలకు చెందిన భూసేకరణ ప్రాజెక్టుల పురోగతిపై శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశాల్లో జిల్లారెవెన్యూఅధికారి టి.సీతారామ మూర్తి, ఆర్డీవోలు ఆర్ కృష్ణ నాయక్, రాణి సుస్మిత, కేఆర్‌సిసి ఎస్డీసీ / ఇన్చార్జి జిల్లా హౌసింగ్ అధికారి డి.భాస్కర్ రెడ్డి, జిల్లా బిసి సంక్షేమ అధికారి బి శశాంక, ఎన్.హెచ్.డైరెక్టర్ డి.సురేంద్రనాథ్, ఏపీ ఈపీడీసీఎల్ సూపరింటెండ్ ఇంజనీర్ కె.తిలక్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్సి బీవీ గిరి, ఆర్‌డిసిసి ఈఈ వై.రవీంద్ర , ఆర్‌అండ్ బిడిఈ జి.రూప్ కుమార్, దక్షిణ మధ్య రైల్వే ఈఈ కే.అశోక్ కుమార్, కొవ్వూరు మునిసిపల్ కమిషనర్ టి.నాగేంద్ర కుమార్, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎమ్‌డి అలీ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో మే 19 నుంచి మే 28వ తేదీ వరకు పదవ తరగతి, ఓపెన్ స్కూల్ పదవ, ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు



- విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా పకడ్బందీ ఏర్పాట్లు
- డిఆర్ఓ టి.సీతారామమూర్తి.

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** జిల్లా లో మే 19 నుంచి మే 28 వ తేదీ వరకు పదవతరగతి, ఓపెన్ స్కూల్ పదవతరగతి, ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి టి.సీతారామమూర్తి తెలిపారు. జిల్లా కలెక్టరేట్ డీఆర్వో ఛాంబర్‌లో పదో తరగతి, సప్లమెంటరీ పరీక్షలపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ విద్యా సంవత్సరం కోల్పోకుండా రాష్ట్ర ప్రభుత్వం సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే పదవ తరగతి, ఇంటర్ ఏపీ ఓపెన్ స్కూల్ (అపోస్) సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చెయ్యడం జరిగిందని తెలిపారు. సప్లిమెంటరీ పరీక్షల కోసం పదవ తరగతి విద్యార్థులు , ఇంటర్ ఓపెన్ స్కూల్ విద్యార్థులు హాజరు అవుతున్నట్లు తెలిపారు.

పరీక్ష ప్రారంభం అయ్యే గంట ముందు నుంచి పరీక్ష కేంద్రంలోకి అను మతించండం జరుగుతుంద న్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో ని రంతర విద్యుత్తు సరఫరా ఉం డాలని తెలిపారు. పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలు ఉద యం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12:45 వరకు జరుగుతాయని తెలిపారు. మెడికల్ క్యాంపు, ఓఆర్ఎస్ ప్యాకెట్స్, అత్యవసర మందులు అందుబాటులో ఉండే వి ధంగా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించా రు. పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలకు 28 పరీక్ష కేంద్రాల్లో రెగ్యులర్ విద్యా ర్థులు 3167 ప్రైవేటు విద్యార్థులు 686 మంది మొత్తం 3853 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవు తున్నారని తెలిపారు. ఏపీ ఓపెన్ స్కూల్ చెందిన పదవ తరగతి విద్యార్థులు 589 మంది విద్యార్థులు 6 పరీక్షా కేంద్రాలలో, ఇంటర్ విద్యార్థులు 771 మంది 4 పరీక్షా కేంద్రాలు సప్లిమెంటరీ పరీక్షల కోసం సిద్ధం చేశామని తెలియ చేశారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ కింద నలుగురు డిప్యూటీ తాసిల్దార్ లో నియ మించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో మౌలిక వసతులు, ప్రశ్న పత్రాలను, జవాబు పత్రాలను భద్రపరిచిన సెంట్రల్ స్ట్రాంగ్ రూమ్ నుంచి ఆయా పరీక్షా కేంద్రాలకు తరలించే క్రమంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. నిర్దిష్టమైన రూట్ మ్యాప్‌ను అనుసరించి ముందస్తుగా పరీక్ష కేంద్రాలకు సప్లిమెంటరీ పరీక్షల మెటీరియల్ తరలించుకోవాలని తెలిపారు. పరీక్ష పూర్తి అయిన తర్వాత పోస్టల్ డిపార్ట్మెంట్ ద్వారా పంపే ప్రక్రియలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు ముందు గానే పరీక్షా కేంద్రాలకు చేరుకో వాలన్నారు. పరీక్ష కేంద్రాల స మీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్ మూసి ఉంచాలని తెలిపారు. పోలీసు అధికారులు పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థుల సంఖ్య ఆధారంగా పోలీసు భద్రతా ఏర్పాట్లు పగడ్బందీగా నిర్వహించాలన్నారు.పరీక్ష ప్రారంభంకు గంట ముందు, తరువాత రెండు గంటలపాటు నిరంతర విద్యుత్తు సరఫరా ఉండేలా విద్యుత్అధికారులు చర్యలుతీసుకోవాలని తెలిపారు. మునిసిపల్, పంచాయతీ అధికారులు సాని టేషన్, డ్రింకింగ్ వాటర్ సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ప్రశ్న-జవాబు పత్రాలను రవాణా చేసేందుకు అవసరమైన క్లోజ్డ్ డిఎస్ఎమ్‌జి వాహనాలు, ఇతర వాహనాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఈవో కే వాసుదేవరావు, అసిస్టెంట్ కమిషనర్ విద్యాశాఖ, లక్ష్మీ కుమారి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, సిహెచ్ సంపత్ కుమార్, ఎస్‌ఐ పివి నారాయణస్వామి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, పి.జాన్సన్ రాజు, ఈఈ, ఏపీ ఈపీ డీసీఎల్, ఎం.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సైనికులకు ప్రధాని మోదీకి భగవంతుని ఆశీస్సులు మెండుగా ఉండాలి



**నిడదవోలు, మేజర్ న్యూస్ :** ఆపరేషన్ సిందూర్ పేరిట పాకిస్తాన్ మీద చేస్తున్న ధర్మ యుద్ధంలో మన సైనికులకు మరియు దేశానికి నాయకత్వం వహిస్తున్న దేశ ప్రధాని నరేంద్ర మోదీకి భగవంతుని ఆశీస్సులు, దైవబలం మెండుగా ఉండాలని కోరుకుంటూ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు షష్ట షణ్ముఖ క్షేత్రాల దర్శనంలో భాగంగా బిక్కవోలులోని శ్రీ కుమార సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం కోసం మంత్రి కందుల దుర్గేష్ మరియు తూర్పుగోదావరి జిల్లా ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు బస్సులో బయలుదేరారు.

# పంట కాలువల వ్యవస్థ మరమ్మత్తు పనులు పూర్తిచేయాలి



**అమలాపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ జిల్లాలో స్థిరీక రించబడిన పూర్తి ఆయ కట్టుకు ఖరీఫ్ సీజన్లో సమృద్ధిగా సాగునీరు సజావుగా సరఫరా చేసేందుకై పంట కాలువల వ్యవస్థ మరమ్మత్తు పనులు ప్రస్తుత కాలువల మూసివేత సమయంలో జలవనరులు డ్రైనేజీ ఇంజనీర్ల సమన్వయంతో పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు జలవనరులు డ్రైనేజీ విభాగపు ఇంజనీర్లు, గోదావరి హెడ్ వర్క్స్ ఇంజనీర్లతో సమావేశం నిర్వహించి రుతుపవనాలు వచ్చే లోపు జలవనరులు, విపత్తు నిర్వహణ స్పందన సంస్థ, నీటిపారుదల ఆయకట్టు అభివృద్ధి శాఖలు మం జూరు చేసిన నిధులతో మరమ్మత్తు పూడికతీత పనులకు సంబంధించి సెంట్రల్ డేటా తూర్పు డెల్టా ప్రాంతాలలో పురోగతి ఉన్న పనులు మంజూరు కాబడి టెండర్ దశలో ఉన్న పనులపై సమీక్షిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రుతుపవనాలు వచ్చే లోపుగా డ్రైనేజీల పూడి కతీత లను సమగ్రంగా చేపట్టి పండిన పంటలు ముంపు బారిన పడకుండా సవ్యంగా మురుగునీరు దిగువకు పారేలా వివిధ డ్రైనేజీలలో పూడిక తీత పనులు వేగవంతం చేసి జూన్ మొదటి వారానికి పూర్తి చేయాలని ఆదేశించారు. పూడికతీత పనులను వేగవంతం చేసి జిల్లాలో స్థిరీకరించబడిన పూర్తి ఆయకట్టుకు సాగునీరు అందించాలని ఆదేశించారు. నీటిపారుదల కాలువలు ఇతర నీటి వనరుల నుండి పేరుకుపోయిన మట్టి, ఇసుక, ఇతర అవక్షేపాలను తొలగించే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. పూడిక తొలగించ డం నీటి ప్రవాహం మెరుగుపడి చిట్ట చివరి ఆయకట్టుకు సులభ తరంగా సాగునీరు పారి సస్యశ్యామలంగా పంటలు పండుతాయన్నారు. రూ.10 లక్షలు లోపు పనులను నామినేషన్ పద్ధతిన రూ.10 లక్షలు దాటిన పనులను టెండర్ ప్రాతిపదికన అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని ఆమె స్పష్టం చేశారు. కాలువల పూడికతీత ద్వారా నీటి సామర్థ్యాలను పెంచుతూ సజావుగా నీరు ప్రవహిం చేలా చర్యలు వేగవంతం చేయాలన్నారు. నీటి నిల్వ సామర్థ్యాలను పెంచే దిశగా చెరువులను పూడికతీత చేపట్టి గరిష్ఠ స్థాయిలో నీటి నిల్వలు చేయాలన్నారు ఎఇఇల వారీగా లక్ష్యాలను నిర్దే శించుకొని పనులు ప్రారం భమయ్యేలా చొరవ చూపాలని, ఇఇలు, డిఇఇలు సమన్వయం చేసుకొని రుతుపవనాలు రాకముందే నిర్దేశిత లక్ష్యాలను చేరు కోవాలన్నారు. సమయం తక్కువగా ఉన్నందున వారం వారం సమీక్షలు నిర్వహిస్తూ ఆశించిన ప్రగతిని సాధించాలన్నారు. శిథిలావస్థకు చేరిన లాకులు మరమ్మత్తులను నీటిపారుదల ఆయకట్టు అభివృద్ధి శాఖ ద్వారా నిధులు కోరుతూ డెల్టా ఆయకట్టు రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఇంజనీర్లు మెలకువలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాజకుమారి, గోదావరి హెడ్ వర్క్స్ ఈఈ కాశి విశ్వేశ్వరరావు, జలవనర్ల శాఖ సెంట్రల్ డివిజన్ ఈఈ బి.శ్రీనివాసరావు, డ్రైనేజీ విభాగం ఈఈ ఎం.వి.వి.కిషోర్, డిఈలు ఏఈలు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్‌కు మద్దతుగా ప్రత్యేక పూజలు

- అష్టాదశ శక్తి పీఠాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన జనసేన నాయకులు



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్థాన్‌కు గట్టి గుణపాఠం చెబుతున్న భారత్ సైన్యానికి, దేశ నాయకత్వానికి దైవ బలం, ఆశీస్సులు మెండుగా వుండాలని కోరుతూ... పదవ శక్తి పీఠం పిఠాపురం శ్రీ పురుహూతికా అమ్మవారు, పాదగయా క్షేత్రం శ్రీ రాజరాజేశ్వరీ సమేత ఉమా కుక్కుటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం సుదర్శన హోమాలను జనసేన నాయకులు నిర్వహించారు. జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ (డీసీసీబీ) చైర్మన్, కౌడా చైర్మన్ మరియు కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు తుమ్మల రామస్వామి బాబు మరియు పిఠాపురం నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీనివాసరావు తెలిపారు. ఆలయంలో వేద పండితులచే సుదర్శన హోమం, పురుహూతికా అమ్మవారికి ఖడ్గమాల, కుంకుమార్చన,శ్రీకుక్కుటేశ్వరస్వామి, దత్తాత్రేయ స్వామి వార్లకుప్రత్యేక అభిషేకాలు,పూజలు నిర్వహించ డమైనది.భక్తులకు ఉచిత ప్రసాద వితరణ, అన్న ప్రసాద వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు), పిఠాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీనివాస్ మాట్లాడుతూ..జనసేనపార్టీ అధిష్ఠానం పిలుపు మేరకు మంగళవారం ఉదయం షష్ఠ షణ్ముఖ క్షేత్రాలు మరియు ముఖ్య క్షేత్రాలలో పూజలు చేయడం జరిగిందని, ఆపరేషన్ సింధూర్ విజయవంతం అవ్వాలని పాకిస్తాన్ తో చేస్తున్న ధర్మ యుద్ధానికి మనందరి నైతిక బాధ్యతతో శక్తి పీఠాల్లో పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి జగన్మోహన్ శ్రీనివాస్, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తులతో నిండిన వాడపల్లి క్షేత్రం

- వెంకన్న అన్నదాన భవన నిర్మాణానికి రూ.2 లక్షల విరాళం





**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి ఆలయం మంగళవారం ఏడువారాల నోము చేసుకునే భక్తులతో నిండింది.స్వామివారినిరాష్ట్ర హైకోర్టు అమరావతి జడ్జ్ జస్టిస్ కిరణ్మయి మండవ వారి కుటుంబ సభ్యులతో స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయం వద్ద నిర్మించనున్న అన్నదాన భవన నిర్మాణానికి మంగళవారం తునికి చెందిన ధనలక్ష్మి జ్యువలర్స్ దాడిశెట్టి విష్ణుచక్రం, రామజ్యోతి దంపతులు వారి కుటుంబ సభ్యులు రూ.2,20,000 లు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. వారికి డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు స్వామివారి చిత్రపటం అందించారు.

## బహుముఖ ప్రజ్ఞాశాలి సర్ రోనాల్డ్ రాస్



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** దోమ యొక్క జీర్ణాశయ పేగులలో మలేరియా పరాన్నజీవిని కనుగొని మలేరియా దోమల ద్వారా వ్యాపిస్తుందని రుజువు చేసిన సర్ రోనాల్డ్ రాస్ బహుముఖ ప్రజ్ఞాశాలి అని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ విశ్రాంతి జనరల్ మేనేజర్ ఐ .ప్రసాద్ నాయుడు పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో సర్ రోనాల్డ్ రాస్ జయంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన అనేక కవితలు, నవలలు రాశారని అన్నారు.

భారతీయ వైద్య సేవలో 25 సంవత్సరాలు పనిచేసి అనేక సంచలనాత్మక వైద్య ఆవిష్కరణలు చేసిన రోనాల్డ్ రాస్ నోబెల్ పురస్కారాన్ని అందుకున్నారని ప్రసాద్ నాయుడు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్ చింతపల్లి సుబ్బారావు, ఎస్.శ్రీ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోడి పిల్లల పెంపకంతో ఆర్థికాభివృద్ధి సాధించాలి



**రంపచోడవరం, మేజర్ న్యూస్** : ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనులు కోడి పిల్లలు పెంపకంతో ఆర్థిక అభివృద్ధి సాధించాలని పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ నరసింహులు సూచించారు. రంపచోడవరం మండలం తాళ్లపాలెం గ్రామంలో శుక్రవారం హైఫర్ ఇంటర్నేషనల్, నవజీవన్ ఆర్గనైజేషన్ వారి హ్యాట్చింగ్ హోప్ యాక్షిలేటర్ ఇన్‌కామ్-బ్రిడ్జ్ టు సస్టెన్‌బిలిటి ప్రోగ్రాం ఆధ్వర్యంలో కోడి పిల్లల పంపిణీ నిర్వహించారు. ఈ ప్రోగ్రాంలో భాగంగా పాసింగ్ గిఫ్ట్ కార్యక్రమంలో రైతులు పెంచుకొన్న నాటు కోళ్ళను ఒక రైతు నుండి వేరొక రైతుకి ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అల్లూరి సీతారామరాజు జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ నరసింహులు, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ షరీఫ్, హైఫర్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్ శ్యామ్ కట్టా (బెన్నీ) పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ నరసింహులు మాట్లాడుతూ కోడి పిల్లల పెంపకంతో గిరిజన రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చునని, వాటి గుడ్లు, మాంసం వినియోగించడం ద్వారా మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. గిరిజన ప్రాంతంలో మారుమూల గ్రామాలలో కోళ్ళ పెంపకంపై శిక్షణ ఇస్తూ, కోడి పిల్లలు, మేతను ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. ప్రతీ ఒక్కరూ కోళ్ళను పెంచాలని కోరారు. అనంతరం రంపచోడవరం పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ షరీఫ్ మాట్లాడుతూ రంపచోడవరం డివిజన్‌లో నాటుకోళ్ళ పెంపకంపై ఇప్పటికే ప్రభుత్వానికి నివేదికలు పంపామన్నారు. హైఫర్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్ శ్యామ్ కట్టా (బెన్నీ) మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా 2020 నుండి రంపచోడవరం డివిజన్‌లో కోళ్ళ పెంపకంపై అవగాహన సదస్సులు, శిక్షణలు ఇవ్వడం జరిగిందన్నారు.

గ్రామాలలో కోళ్ళకు వ్యాక్సిన్‌లు వెయ్యటానికి అదే గ్రామంలో యువతకు ట్రైనిగ్ ఇచ్చి కేర్ టేకరులుగా నియమించి వారికి ఉపాధి కల్పించామని తెలిపారు. డివిజన్‌లో అడ్డతీగల, గంగవరం, రంపచోడవరం మండలాల్లో గిరిజన రైతులకు కోళ్ళ షెడ్‌లు నిర్మించి కోడిపిల్లలు, మేతను ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే మారేడుమిల్లి, వై.రామవరం మండలాల్లో కోళ్ళ పెంపకంపై అవగాహన చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ఏ.డి. డాక్టర్ సూర్యనారాయణ, కృషి విజ్ఞాన కేంద్రం పందిరిమామిడి సైంటిస్ట్ వీరాంజనేయులు, హైఫర్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ గణేశ్, అజయ్, నవజీవన్ సిబ్బంది శ్రీనివాస్, నాగేశ్వరరావు, శ్యామల, సాయి వెంకట్, చిన్నాలు దొర, బాబూరావు, సత్తిబాబు, పృథ్వీ, ప్రశాంత్, రైతులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఫోక్స్ చట్టంపై కిశోర బాలికలకు అవగాహన

**- జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి. దుర్గారాణి**

**పిఠాపురం, మేజర్ న్యూస్** : ఫోక్సో చట్టం (బాలల హక్కులు మరియు లైంగిక వేధింపులు నిషేధిత చట్టం) పై మరియు వివిధ అంశాలపై కిశోర బాలికలు అవగాహన కలిగి ఉండాలని జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి. దుర్గారాణి అన్నారు. మే 2 నుండి జూన్ 10వ తారీఖు వరకు జరుగుచున్న కిశోరి వికాసం సమ్మర్ క్యాంపెయిన్ 4వ షెడ్యూల్... మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ అధికారిణి కె.విజయ ఆదేశాల మేరకు పిఠాపురం ప్రాజెక్టు సిడిపిఓ సిహెచ్ ఎస్ కె దుర్గా దేవి ఆధ్వర్యంలో... పిఠాపురం మండలం జల్లూరు గోవిందరాజపురం గ్రామాల్లో నిర్వహించారు. కౌన్సిలర్ దుర్గారాణి మాట్లాడుతూ... కిశోర్ బాలికలు కమ్యూనికేషన్ స్కిల్స్ ఎలా డెవలప్ చేయాలి, బాలల హక్కులు చట్టాలు కౌమర బాలబాలికల సమస్యలు, ఆరోగ్యవంతమైన నేను..నా పోషణ అవసరాలు, పిల్లల సంరక్షణ, పిల్లల సంరక్షణలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్యవివాహ నిర్మూలన చట్టాల గురించి అలాగే గురించి కౌమారంలో వచ్చే మార్పులు మరియు సమస్యల గురించి వివరించారు. 18 సంవత్సరములు నిండకుండా వివాహం చేస్తే సంభవించే అనర్థాలు, ఫెసిలిటేటర్ బృంద చర్చ (గ్రూప్



డిస్కషన్), పిల్లలతో డ్రామాలు, రోల్ ప్లే లాంటివి చేయించడం ద్వారా పిల్లల్లో ఉన్న స్కిల్స్ కూడా డెవలప్ చేయడం వాళ్ళని ఎడ్యుకేట్ చేయడం అనే అంశాల మీద పిల్లలకు ఈ తరగతులలో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎంఎస్ కె లావణ్య, అంగన్వాడీ కార్యకర్తలు కిశోర బాలికలు పాల్గొన్నారు.

# ప్రకృతి ఒడిగా నన్నయను తీర్చిదిద్దుతాం



**- వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ**

**రాజానగరం,మేజర్‌న్యూస్** : ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయాన్ని ప్రకృతి ఒడిగా తీర్చిదిద్ది ఆహ్లాదకరమైన వాతావరణాన్ని నెలకొల్పుతామని వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ అన్నారు. మంగళవారం విశ్వవిద్యాలయ ప్రాంగణాన్ని వీసీ ఆచార్య ప్రసన్నశ్రీ, అసిస్టెంట్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ఎన్.వి. శివరామ ప్రసాద్, డీన్ ఇన్చార్జ్ ఆఫీసర్ ఆచార్య బి.జగన్మోహన్ రెడ్డి పరిశీలించారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో కొన్ని ప్రత్యేక ప్రాంతాలు గుర్తించి అరుదైన మొక్కలను నాటాలని, బొటనికల్ గార్డెన్ ను అభివృద్ధి చేయాలని పలు విషయాలు చర్చించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో వృక్షాలు పెంచడం ద్వారా అందమైన, ఆహ్లాదకరమైన, ఆరోగ్యవంతమైన వాతావరణం లభిస్తుందన్నారు. ఆవృక్షాలు పక్షులకు ఆశ్రయమవుతాయని,మనకు నీడను అవసరమైన ఆక్సిజన్ ను అందిస్తాయని అన్నారు. నన్నయ విశ్వవిద్యాలయం ప్రాంగణం అంతారాతి నేలఅని విస్తారమైన వేడితో ఉంటుందని, కాబట్టి ఈ ప్రాంతంలో విస్తారమైన మొక్కలు నాటి, చెట్లను సంరక్షించాల్సిన అవసరాన్ని గుర్తించామన్నారు.

నన్నయ విశ్వవిద్యాలయాన్ని అరుదైన మొక్కలు, చెట్లతో జీవవైవిద్యానికి నెలవుగా, ప్రకృతి ఒడిగా తీర్చిదిద్దుతామన్నారు. ఎన్.వి. శివరామ ప్రసాద్ మాట్లాడుతూ వీసీఆహ్వానం మేరకు విశ్వవిద్యాలయాన్ని పరిశీలించామని, అటవీశాఖ ద్వారా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అరుదైన మొక్కలతో బొటనికల్ గార్డెన్ ను ఏర్పాటు చేస్తామని, బోటనీ విద్యార్థులకు విద్య, పరిశోధనకు ఉపయోగపడే విధంగా ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. విశ్వవిద్యాలయ ప్రాంగణాన్ని పరిశీలించి ఏ ఏ ప్రాంగణంలో మొక్కలు అవసరమో గుర్తించి వాటి స్థానంలో మొక్కలు వేస్తామన్నారు. వీసీ సూచన మేరకు వర్షకాలం నాటికి విశ్వవిద్యాలయం ప్రకృతి ఒడిగా తీర్చిదిద్దుతామన్నారు.

# నేడు బదిలీలు, ఉపాధ్యాయ ఖాళీలపై వర్క్‌షాపు



**అమలాపురం, మేజర్ న్యూస్** : త్వరలో జరగనున్న ఉపాధ్యాయ బదిలీలు, పాఠశాలల్లో ఏర్పడే ఖాళీ పోస్టులపై వెరిఫికేషన్ నిమిత్తం ఒక రోజు వర్క్‌షాపు నిర్వహించారు. అమలాపురం మండలం సమనస ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ షేక్ సలీం బాషా ఆధ్వర్యంలో నిర్వహించిన వర్క్‌షాపులో పాఠశాలల్లో క్యాడర్ స్ట్రెంగ్త్, క్లియర్ వేకెన్సీలు, రీఅపోర్షన్ వేకెన్సీలు, 5/8 సంవత్సరాల ఖాళీలు, స్టడీ లీవ్స్, మిగులు ఉపాధ్యాయుల వివరాలను ఎంఈవోలు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల నుంచి సేకరించారు. మండల విద్యాశాఖాధికారులు, ప్రభుత్వ యాజమాన్యాల పరిధిలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఐటీ సిబ్బందితో కలిసి హాజరయ్యారు. వర్కింగ్ సర్‌ప్లస్, వేకెంట్ సర్‌ప్లస్, క్లియర్ వేకెన్సీల కచ్చితమైన సమాచారాన్ని ఇవ్వాలని డీఈవో సలీం బాషా సూచించారు. సమావేశంలో సమగ్ర శిక్షా అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్‌జి.మమ్మీ,ఉప విద్యాశాఖాధికారులు జి.సూర్యప్రకాశరావు, పి.రామలక్ష్మణమూర్తి, డీఈవో కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టరు (సర్వీసెస్) పి.నాగేశ్వరరావు, ఐటీ సిబ్బంది, సమగ్ర శిక్షా సెక్టోరల్ అధికారులు బీవీవీ సుబ్రహ్మణ్యం, పి.రాంబాబు, డాక్టర్ ఎంఏకే భీమారావు,డీఎస్‌వో జీవీఎస్ సుబ్రహ్మణ్యం, అధికారులు పాల్గొన్నారు.

# తెలుగు సాహితీ సంబరాల్లో మోహిద్దీన్‌కు ఘన సన్మానం



**కొత్తపేట, మేజర్ న్యూస్** : శ్రీశ్రీ కళా వేదిక నిర్వహించిన ప్రపంచ తెలుగు సాహితీ సంబరాల కార్యక్రమాలలో కొత్తపేటకు చెందిన ఉపధ్యాయుడు, కవి, సైన్స్ ఉద్యమ కార్యకర్త, సామాజిక సేవ కార్యకర్త ఎండీ.ఖాజా మొహిద్దీన్ ఘనంగా సన్మానం పొందారు. ఏలూరులో మహాలక్ష్మీ గోపాలస్వామి కళ్యాణ మండపంలో ఆది, సోమవారాల్లో నిర్వహించిన ప్రపంచ తెలుగు సాహితీ సంబరాల్లో మోహిద్దీన్ తనదైన శైలిలో 'మానవత్వానికి జాగా లేని గాజా' అనే అంశంపై కవితా గానం చేసి పలువురి మన్ననలు పొందారు. ఈ సందర్భంగా శ్రీశ్రీ కళా వేదిక వ్యవస్థాపకులు, ప్రముఖ కవి, నవలా రచయిత కత్తిమండ ప్రతాప్, జాతీయ కన్వీనర్ కొల్లి రమాదేవి, జాతీయ అధ్యక్షురాలు జి.ఈశ్వరి దేవి మరియు ప్రధాన కార్యదర్శి డా. టి.పార్ధసారధి లు కలిసి ఖాజా మొహిద్దీన్‌ను ఘనంగా సన్మానించారు.

# ఈదరపల్లి కొత్త వంతెన నిర్మాణం నేపథ్యంలో ట్రాఫిక్ మళ్లింపు

**అమలాపురం, మేజర్ న్యూస్** : ఈదరపల్లి కొత్త వంతెన నిర్మాణంలో ఉన్న నేపథ్యంలో ట్రాఫిక్ మళ్లించడం అయినదని అమలాపురం రోడ్లు భవనాలుశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.రాము ఒక ప్రకటనలో తెలియజేశారు. అమలాపురం బస్టాండ్ నుంచి బయలుదేరు ఆర్టీసీ బస్సులు గడియార స్తంభం కాలేజీ రోడ్ పేరూరు వై జంక్షన్-తోటల పాలెం- వోకలగరువు -అంబాజీపేటలి మీదుగా రావులపాలెం ట్రాఫిక్ మళ్లించడం అయినది. అదే విధంగా రావులపాలెం వైపు నుండి అమలాపురం వచ్చే ఆర్టీసీ బస్సులు అదే మార్గంలో వచ్చును. అలాగే ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు మరియు లారీలు నల్ల వంతెన-జనుపల్లి- నేదునూరు -ముక్కామల మీదుగా రావులపాలెం వరకు రూట్ మళ్లించడం అయినది. బైకులు, ఆటోలు, కారులు నల్ల వంతెన- సావరం బైపాస్- కొత్తగా నిర్మించిన మట్టి వంతెన మీదగా మళ్లించడం జరిగింది. కావున ప్రయాణికులు, వాహనచోదకులు గమనించితమ ప్రయాణం సాగించవలసిందిగా కోరుచున్నామన్నారు.

# ప్రైవేట్ హాస్టల్స్, వసతి గృహాల ఆకస్మిక తనిఖీ



**కాకినాడ, మేజర్ న్యూస్** : కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ జి బిందు మాధవ్ ఐపీఎస్ వారు అన్ని ప్రొఫెషనల్ విద్యా సంస్థలు కాలేజీలు, విద్యా సంస్థల మరియు హై స్కూల్ లలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు ఉండే ప్రైవేట్ హాస్టల్లో/ వసతి గృహాలలో ఆకస్మిక తనిఖీలు చేసి ఎటువంటి మత్తు పదార్థాలు, పానీయాలు లేకుండా చూడాలని, అలాగే భద్రతా ఏర్పాట్ల గురించి చెక్ చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో మంగళవారం జగ్గంపేట సర్కిల్‌లో ఉన్న గండేపల్లి, కిర్లంపూడి, జగ్గంపేట ఎస్ఐ లు, యు.వి.శివ నాగబాబు, జి.సతీష్, రఘునందన్ రావు పెద్దాపురం మహిళా ఎస్సై మౌనిక మరియు వారి సిబ్బందితో పెద్దాపురం ఎస్డిపిఓ శ్రీహరిరాజు ఆధ్వర్యంలో జగ్గంపేట సిఐ వై.ఆర్.కె. ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది. గండేపల్లి మండలం రామేశంపేటలో ఉన్న 33 పురుష మరియు 6 మహిళల ప్రైవేట్ హాస్టల్ లను ఆకస్మిక తనిఖీలు చేయటం జరిగింది. ప్రతి ప్రైవేట్ హాస్టల్ /వసతి గృహాల యాజమాన్యం నకు కొన్ని సూచనలు ఇస్తూ నోటీసులను ఇవ్వటం జరిగింది. హాస్టల్లో రాత్రిపూట కూడా కవర్ చేసే విధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, చుట్టుపక్కల పొదలు, చీకటి ప్రాంతాలు లేకుండా తగిన లైటింగ్ ఉండేలా చూసుకోవాలని, ప్రతి ప్రైవేటు హాస్టల్/వసతి గృహాలలో చుట్టూ రక్షణ గోడలు సాధ్యమైనంత ఎత్తుగా ఉండేలా ఏర్పాటు చేసుకోవాలని, విద్యార్థినీ విద్యార్థులు బయటికి వెళ్ళేటప్పుడు వచ్చేటప్పుడు ఇన్ అండ్ ఔట్ రిజిస్టర్ సక్రమంగా మెయింటైన్ చేయాలని విధిగా మహిళా హాస్పిటల్ దగ్గర మహిళా వాచ్ మెన్ లు, పురుషుల హాస్టల్ దగ్గర పురుష వాచ్మెన్ లు ఏర్పాటు చేయాలని సూచించడం జరిగింది.

విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్, రోడ్డు ప్రమాదాలు, హెల్మెట్ వినియోగంపై కౌన్సిలింగ్ ఇవ్వాలని, విద్యార్థులు ఎటువంటి మాదకద్రవ్యాలకు బానిసలు కాకుండా వారు రూములను తరచూ సెర్చ్ చేయాలని, నిఘా పెట్టాలని సూచించడం జరిగింది. హాస్టల్లో చుట్టు పక్కల మరియు కాలేజీలకు వెళ్లే దారిలో ఎటువంటి ఈవ్ టీజింగ్, రిప్రాఫ్ పర్సన్స్ కదలికలు ఉన్నచో సిఐ జగ్గంపేట 9440796529 ఎస్సై గండేపల్లి 9440904841 కిర్లంపూడి ఎస్సై 9440904834 జగ్గంపేట ఎస్సై 9440796569 కు సమాచారం ఇవ్వాలని తెలియజేయడం జరిగింది. ప్రైవేట్ వసతి గృహాలలో నివాసం ఉంటున్న విద్యార్థిని విద్యార్థుల బాగోగులు ఈ ప్రైవేట్ హాస్టల్స్ వసతి గృహాల యాజమాన్యం పూర్తి బాధ్యత తీసుకోవాలని, వారు పూర్తి భద్రత, రక్షణ వాతావరణంలో విద్యాభ్యాసం జరిగేలా చూడాలని నోటీసులు జారీచేయడం జరిగింది.

# డీఆర్వో రాజకుమారి సేవలు ప్రశంసనీయం



**అమలాపురం, మేజర్ న్యూస్** : జిల్లా రెవెన్యూ అధికారి బి.రాజకుమారి సేవలు ప్రశంసనీయమని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ షేక్ సలీం బాషా, సమగ్ర శిక్షా ఏపీసీ జి.మమ్మీలు పేర్కొన్నారు. మండలంలోని సమనస ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో మంగళవారం డీఆర్వో రాజకుమారికి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సత్కార సభ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సలీం బాషా, మమ్మీలు మాట్లాడుతూ రాజకుమారి రెవెన్యూ శాఖలో ఉన్నతాధికారిగా విధులు నిర్వరిస్తూ విద్యాశాఖకు అందించిన సేవలను ప్రశంసించారు. సమావేశంలో డీసీఈబీ సెక్రటరీ బి.హనుమంతురావు, ఉప విద్యాశాకాధికారి పి.రామలక్ష్మణమూర్తి, సమగ్ర శిక్షా ఏపీవో డాక్టర్ ఎంఏకే భీమారావు, డీఎస్వో జీవీఎస్ సుబ్రహ్మణ్యం తదితరులు డీఆర్వో రాజకుమారి సేవలను ప్రశంసించారు. జూలై నెలలో ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంగా విద్యాశాఖ తరపున డాక్టర్ షేక్ సలీం బాషా ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు డీఆర్వో రాజకుమారిని దుశ్శాలువా, పూలమాలు, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో విద్యాశాఖ కార్యాలయ ఏడీ పి.నాగేశ్వరరావు, సమగ్ర శిక్షా సెక్టోరల్ అధికారులు బీవీవీ సుబ్రహ్మణ్యం, పి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని కాక భారత రాజ్యాంగాన్ని అమలు చేయాలి



**– రాష్ట్ర వైసీపీ మహిళ విభాగం ఉపాధ్యక్షురాలు జమ్మలమడక**

**తాడేపల్లి. మేజర్ న్యూస్** : రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని కాక భారత రాజ్యాంగాన్ని అమలు చేయాలనిరాష్ట్ర వైసీపీ మహిళ విభాగం ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి డిమాండ్ చేశారు. మంగళవారం తాడేపల్లి వైసిపి కార్యాలయంలో జరిగిన స్టేట్ మహిళ సమావేశంలో ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 19(1) ప్రకారం ప్రాథమిక హక్కులుగా వాక్ స్వాతంత్రపు హక్కు భావ ప్రకటన స్వాతంత్ర హక్కు లను రాజ్యాంగం దేశంలోని ప్రతి పౌరుడికి ఇచ్చిందని శాంతియుతంగా ప్రభుత్వ విధానాలను నిరసనలను తెలిపే హక్కు రాజ్యాంగం ఇచ్చిందని అన్నారు. కానీ ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను చూస్తే ప్రజలకు ముఖ్యంగా మహిళలకు ఎటువంటి రక్షణ లేకుండా పోయిందని ప్రశ్నించిన వారి పట్ల మహిళల పట్ల అవమానకరంగా వ్యవహరిస్తూ మహిళలను సైతం అక్రమ కేసులలో ఇరికించి అవమానించి అర్ధరాత్రి సైతం ఇళ్లలోకి చొరబడి మహిళలను అరెస్టులు చేస్తున్న తీరు చూస్తుంటే మనం ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ఉన్నామా లేక రాచరిక వ్యవస్థలో ఉన్నామా అనే అనుమానం కలుగుతుందని అన్నారు. ఆర్టికల్ 19(2) ప్రకారం ప్రకారం జాతీయ భద్రత, ప్రజాక్రమం, మర్యాద, నైతికత, కోర్టుధిక్కారం, పరువు నష్టం, ఇతరులను నేరానికి ప్రేరేపించడం వంటి ప్రయోజనాల దృష్ట్యా ఈ హక్కులపై సహేతుకమైన పరిమితులు విధించవచ్చని, అటువంటి సంఘటనలు ఏమి జరగకపోయినా ఈ కూటమి ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని ఆమె అన్నారు. ప్రభుత్వం ఇకనైనా ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడకుండా ప్రజా సంక్షేమం పట్ల రాష్ట్ర అభివృద్ధి పట్ల దృష్టి పెట్టాలని, ఇప్పటికే ప్రభుత్వం తాను వాగ్దానం చేసిన సూపర్ సిక్స్ పథకాలను విస్మరించి ప్రజల యొక్క విశ్వాసాన్ని కోల్పోతుందని, ఇకనైనా రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా చేసిన వాగ్దానాలను నిలుపుకుని ప్రజలను ఆదుకోవాలని ఈ సందర్భంగా ఆమె హితవు పలికారు.

## కోతులను నిర్మూలించే దిశగా ఏలేశ్వరం నగర పంచాయతీ



**ఏలేశ్వరం,మేజర్‌న్యూస్** : ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలోని నివాసాల్లో దాడికి దిగుతున్న కోతుల నిర్మూలించేందుకు ఏలేశ్వరం నగర్ పంచాయతీ నడుంబిగించింది. ఈ సందర్భంగా 350 కోతులను బోన్లో బంధించారు. ఈ సందర్భంగా నగర్ కమిషనర్ ఎం.సత్యనారాయణ మాట్లాడుతూ ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలోని కోతుల బెడద ఎక్కువైంది అన్నారు. సమూహాలుగా వచ్చిన కోతులు నివాస గృహాల లోనికి ప్రవేశించి ఆహార పదార్థాలను ఎత్తుకెళ్లడంతోపాటు ఇంట్లో సామాన్లు బీభత్సం చేస్తున్నాయన్నారు. కొన్ని సందర్భాల్లో దాడికి దిగి అనేకమందిని గాయపరిచాయన్నారు.సమూహాలుగాదాడికి పాల్పడుతున్న కోతులను అరికట్టేందుకు ప్రత్యేక బృందాలను రప్పించి బోలో బంధిస్తున్నామన్నారు. ఎప్పటి వరకు సుమారు 380 కోతులను బోన్‌లో బంధించినట్లు చెప్పారు. కాగా వాటిని అడవి ప్రాంతాల్లో సురక్షితంగా విడుదల చేస్తున్నట్లు చెప్పారు.

## 10 లక్షలు గోవిందకోటి రాసిన వారికి శ్రీవారి వీఐపీ బ్రేక్ దర్శనం

**– ఇప్పటికే వినియోగించుకున్న ముగ్గురు భక్తులు**



**కాకినాడ,మేజర్‌న్యూస్** : యువతలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని, సనాతన ధర్మంపై అనురక్తిని కల్పించడమే లక్ష్యంగా రామకోటి తరహాలో గోవింద కోటిని రెండేళ్ల కిందట తితిదే ప్రవేశపెట్టింది. గోవిందకోటి రాసిన యువతకు వీఐపీ దర్శనాన్ని కల్పిస్తోంది. 25 సంవత్సరాలు, లేదా అంతకంటే తక్కువ వయసున్న వారు ఇందుకు అర్హులు. 10,01,116 సార్లు రాస్తే రాసిన వారికి వీఐపీ బ్రేక్ దర్శనం కల్పిస్తారు. కోటిసార్లు నామాలు రాస్తే వారితోపాటు కుటుంబ సభ్యులందరూ వీఐపీ బ్రేక్ దర్శనం చేసుకోవచ్చు. తితిదే సమాచార కేంద్రాలు, పుస్తక విక్రయ కేంద్రాలు, ఆన్‌లైన్‌లో గోవిందకోటి నామాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. 200 పేజీలుండే పుస్తకంలో 39,600 నామాలు రాయొచ్చు. 10,01,116 నామాలు పూర్తి చేయడానికి దాదాపు 26 పుస్తకాలు అవసరమవుతాయి. కోటి నామాల పుస్తకాలను రాయడానికి కనీసం మూడేళ్ల సమయం పడుతుందని తితిదే అంచనా వేసింది. గోవిందకోటి నామాల పుస్తకాన్ని పూర్తిచేసి తిరుమలలోని తితిదే పేష్కార్ కార్యాలయంలో అందిస్తే వారికి మరుసటి రోజు వీఐపీ బ్రేక్ దర్శనాన్ని కల్పిస్తామని పేష్కార్ రామకృష్ణ తెలిపారు.

మొదటిగా కర్ణాటక విద్యార్థిని ..మొదటిసారిగా 'గోవిందకోటి' నామాల పుస్తకాన్ని కర్ణాటకకు చెందిన కీర్తన గత ఏడాది ఏప్రిల్‌లో పూర్తి చేశారు. బెంగళూరులో ఇంటర్ పూర్తి చేసిన ఆమె 10,01,116 సార్లు గోవింద నామం రాసి తితిదేకు సమర్పించారు. ఆ యువతికి తితిదే వీఐపీ బ్రేక్ దర్శనాన్ని కల్పించింది. అనంతరం మరో ఇద్దరు గోవిందకోటి నామాలను (10,01,116) రాసి వీఐపీ బ్రేక్ దర్శనం పొందారని తితిదే అధికారులు తెలిపారు.

## కాకినాడ జిల్లావ్యాప్తంగా ముమ్మర తనిఖీలు



**కాకినాడ, మేజర్ న్యూస్** : జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ ఆదేశాల మేరకు జిల్లాలోని లాడ్జీలు, హొటళ్లలోపోలీసులు విస్తృతం గా తనిఖీలు చేపట్టారు. ప్రజల భద్రతే ధ్యేయంగా జిల్లాలో ఉన్న అన్ని పట్టణాల్లో హొటళ్లు, లాడ్జీలు, గెస్ట్ హౌస్‌లను ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా తనిఖీలు చేస్తున్నారు. కొత్తగా వచ్చిన వ్యక్తులు, అనుమానాస్పద వ్యక్తులు యొక్క గుర్తింపు కార్డులను పరిశీలించి, రికార్డులు యందు వివరాలు నమోదు చేస్తున్నారు.తనిఖీలలోఅనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తులను ప్రశ్నించి వారి ప్రయాణ కారణాలు,లగేజీని తనిఖీ చేస్తున్నారు. ప్రజల భద్రతకే లాడ్జిలు,వాహనాలు తనిఖీలు నిర్వహిస్తున్నామని, ఎవరూ భయపడద్దని, తనిఖీ సమయంలో పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ కోరుతున్నారు.

## వినియోగదారుల ప్రయోజనాలను
# కాపాడేది వినియదారుల హక్కుల చట్టం



**ముమ్మిడివరం,మేజర్‌న్యూస్** : వినియోగదారుల హక్కుల చట్టం వినియోగదారులకు ఒక ముఖ్యమైన రక్షణ కవచమని వినియోగదారుల ప్రయోజనాలను కాపాడటానికి ఒక శక్తివంతమైన సాధనమని జిల్లా పౌరసరఫరాల అధికారి అడపా ఉదయభాస్కర్ అన్నారు. మంగళవారం స్థానిక ఎయిమ్స్ కళాశాలలోని జిల్లా పౌరసరఫరాల కార్యాలయంలో వినీయో గదారుల హక్కుల పరిరక్షణచట్టంఅమలుపైసమీక్షా వినియోగదారులతో డిఎస్‌ఓ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వస్తువులు, సేవల యొక్క నాణ్యత, పరిమాణం, స్వచ్ఛత, ప్రమాణం, ధర గురించి సరైన సమాచారం తెలుసుకుని హక్కు విని యోగదారునికి ఉందన్నారు. పోటీ ధరల మేరకు వివిధ రకాల వస్తువులు, సేవలను ఎంచుకునే హక్కు వినియోగదారునికి ఉందన్నారు. వినియోగదారుల రక్షణ కోసం పౌరసరఫరాల శాఖ నిరంతరం కృషి చేస్తోందని, వినియోగ దారుల హక్కులు పరిరక్షించడానికి సరైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. పౌర సరఫరాల శాఖకు తోడు కోకో ఫెడ్ ఆధ్వర్యంలోని జిల్లాలోని వినియోగదా రుల సంఘాలు కూడా విశేష కృషి చేస్తున్నాయని ఆ మేరకు వినియోగదారుల హక్కులు పూర్తిగా పరిరక్షిస్తున్నామని, తూనికల కొలతలు శాఖ, ఆహార భద్రతా శాఖ వంటి అనుబంధ శాఖలతో కలిసి సమన్వయం చేసుకొని మరింత మెరుగైన ఫలితాలు సాధిస్తామని తెలిపారు. జిల్లా వినియో గదారుల హక్కుల రక్షణ కౌన్సిల్ నియామకం పూర్తయిందన్నారు. కోనసీమ జిల్లా ఏర్పడ్డాక కౌన్సిల్ ఏర్పాటు చేయ డం ఇదే తొలిసారన్నారు. ఇంకా జిల్లా విజిలెన్స్ కమిటీని,జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయటానికి కృషి చేస్తామన్నారు. కోకోఫెడ్ జిల్లా అధ్యక్షులు అరిగెల బల రామమూర్తి మాట్లాడుతూ వినీయోగదారుల రక్షణకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని, అధికారుల నుంచి ప్రభుత్వం నుంచి కూడా సరైన సహకారం ఉంటే మరిన్ని మంచి కార్యక్ర మాలు చేయగలుగుతా మన్నారు ప్రధాన కార్యదర్శి ఆదిత్య కిరణ్ మాట్లాడుతూ వినియోగదారుల చైతన్యానికి నెలకు ఒక కార్యక్రమం చొప్పున నిర్వహిస్తామని ఈకార్యక్రమాల్లో జిల్లా జాయింట్ కలెక్టర్,ఇతర పౌరసరఫరాల అధికారులు అందరూపాల్గొనిప్రజలకు వినియోగదారుల వ్యవహారాలపై అవగాహన పెంపొందిం చాలన్నారు. అనంతరం కోకోఫెడ్ సభ్యులందరూ జిల్లా చరిత్రలో మొదటిసారి జిల్లా వినియోగదారుల రక్షణ కౌన్సిల్ ఏర్పాటు చేసిన జిల్లా యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ దీనికోసం విశేషకృషిచేసినజిల్లా పౌరసరఫరాల అధికారి అడపాఉదయభాస్కర్‌ని ఘనంగా సన్మానించారు.

# చెవి సమస్యలపై అప్రమత్తంగా ఉండాలి



**కాకినాడ, మేజర్ న్యూస్** : చెవిలో ఇన్ఫెక్షన్ల కారణంగా వయసుతో సంబంధం లేకుండా చెవి సంబంధిత వ్యాధులు వేధిస్తున్నాయని డాక్టర్ గుబ్బల లక్ష్మణ ప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక బోట్ క్లబ్ ఉద్యానవనంలో వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. జలుబు, చెవి మధ్యలో నీరు ఉండటం, చల్లగాలిలో పిల్లలను పడుకోబెట్టడం వల్ల ట్రాన్సిల్స్, పంటి నొప్పి వల్ల పిల్లలకు చెవిపోటు రావచ్చని అన్నారు. ఈ నొప్పి రాత్రిపూట ఎక్కువగా ఉంటుందని అన్నారు. పిల్లలుపాలు తాగకుండా మారా%శీ% చేస్తారని అన్నారు. చెవి లోపల ఎర్రబడి నొప్పిగా ఉంటుందని ,మెడ దగ్గర సర్వైకల్ గ్రంథులు పెద్దవి అయ్యి తలనొప్పి, గొంతు నొప్పి ఉండవచ్చని అన్నారు. పెద్దల్లో కూడా ఇటువంటి సమస్య ఉంటే కొంతకాలం తర్వాత పూర్తిగా చెవుడు వచ్చే అవకాశం ఉందన్నారు. చెవిలో ఏ సమస్య వచ్చినా అప్రమత్తమై వెంటనే వైద్యులను సంప్రదించాలని లక్ష్మణ ప్రసాద్ సూచించారు. ఈ సందర్భంగా వాకర్స సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో డాక్టర్ గుబ్బల లక్ష్మణ ప్రసాద్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి డాక్టర్ దాసరి శ్రీధర్, యనమల రామం, చింతపల్లి సుబ్బారావు, సూర్యనారాయణ, ప్రసాద్ నాయుడు. కుమార్ యాదవ్ తదితర వాకర్స్ పాల్గొన్నారు.

# క్వారీలలో ఏర్పడిన గుంటలను పూడ్చే విషయమై తగిన చర్యలు తీసుకోవాలి..



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్** : రామదాసు పేట, సుబ్బారావు నగర్ ప్రాంతాలలో మెటల్ కోసం తవ్విన క్వారీలలో ఏర్పడిన గుంటలను పూడ్చే విషయమై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆర్ఎంసి, మైన్స్, ఆర్అండ్‌బి తదితర సమన్వయ శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ.. నగరం సమీపంలోని, రామదాసుపేట, సుబ్బారావు నగర్‌లోని మెటిరియలాజికల్ బెల్టులోమూడు దశాబ్దాలుగా రోడ్డు మెటల్ క్వారీలను నిర్వహిస్తున్నారన్నారు క్వారీ లీజు పొందిన 51 సంస్థలు మెటల్ తవ్విన అనంతరం క్వారీని మట్టితో పూడ్చాలి అనే నిబంధనని పాటించలేదనే విషయం తెలియ వచ్చిందన్నారు. ఈ క్వారీల వల్ల సమీప ప్రాంతాల్లో నివసించే ప్రజలు వినియోగించే రహదారి ప్రమాదకరంగా మారిందన్నారు. ఈ నేపథ్యంలో ఆ రహదారి మార్గంలో అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి ప్రమాదాలు సంభవించకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు.క్వారీ లీజు సమయంలో ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి ఆయా క్వారీ లని నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వ ఆదేశాలు పాటించని లీజు దారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెండున్నర కిలోమీటర్ల మేర రహదారిని నిర్మించి, దానికి ఫెన్సింగ్ వేయడంతోపాటు లైటింగ్, సైన్ బోర్డులు, సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆ రోడ్డు నిర్మాణం పూర్తయ్యేలోపు ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని , ప్రజలకి తగిన అవగాహన కల్పించాలని ఆదేశించారు. అక్కడ రహదారి నిర్మాణ పనులకు సంబంధించి సాంకేతిక అంశాల పరిశీలనకు ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు. బ్లాక్ లిస్ట్ లో పెట్టిన లీజు దారుల వివరాలను అన్ని శాఖలకు పంపాలని, రిక్లమేషన్ చార్జీల రికవరీ కోసం నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. తదుపరి 22 ఏ కింద ఉన్న భూముల క్రమబద్దీకరణ పై కూడా చర్చించారు. రాజేంద్రనగర్, సుబ్బారావు పేట, నెహ్రూ నగర్, బర్మా కాలనీ, బత్తిన నగర్, సంజీవయ్య నగర్, సింహాచల నగర్, రామదాసుపేట, ఆనంద నగర్‌లో ఉన్న 22ఏ భూముల క్రమబద్ధీకరణ వివరాలను తెలియజేయాలని ఆదేశించారు.ఈ సమావేశం లో నగరపాలక సంస్థ కమిషనర్ కేతన్ గార్గ్, మైనింగ్ శాఖ సహాయ సంచాలకులు డి.ఫణి భూషణ్ రెడ్డి, నగర ప్రణాళిక అధికారి జి.కోటయ్య, ఎస్ఈ ఎమ్.సి.హెచ్.కోటేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎస్ఈ ఎస్.బి.వి.రెడ్డి, డీపీఆర్వో వై.బాలకృష్ణ పాల్గొన్నారు.

## శాంతిస్థాపనే రవిశంకర్ గురూజీ ఆశయం



**కాకినాడ,మేజర్‌న్యూస్** : ఆధ్యాత్మికత, మానవ సేవతో ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటున్న రవిశంకర్ గురూజీ హింస, ఒత్తిడి లేని సమాజ లక్ష్యంగా సేవలు అందిస్తున్నారని ఆర్ట్ ఆఫ్ లివింగ్‌ప్రతినిధి జీ.కృష్ణమోహన్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ కార్యాలయంలో రవిశంకర్ గురూజీ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1956 మే 13న పాపనాశంలో జన్మించిన రవిశంకర్ గురూజీ 1981లో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్ను స్థాపించి ప్రపంచవ్యాప్తంగా సామాజిక సేవలు అందిస్తున్నారని అన్నారు.ప్రేమ, కరుణ, ఉత్సాహం వంటి మానవ విలువలనుపెంపొందించడమే ఆధ్యాత్మికత అనేది గురూజీ నమ్మకం అని అన్నారు. వీరు కనుగొన్న సుదర్శన క్రియ బహు ప్రసిద్ధమైందని అన్నారు. సంఘర్షణల నివారణ, ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజలకు అండగా ఉండడం, పేదరిక నిర్మూలన, మహిళా స్వయం సమృద్ధికి అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్న రవిశంకర్ గురూజీ పద్మ విభూషణ్ పురస్కారాన్ని అందుకున్నారని కృష్ణమోహన్ తెలిపారు.

ఈ సందర్భంగా పేద మహిళలకు నూతన వస్త్రాలు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సువర్ణ రాజు,అడబాల రత్న ప్రసాద్, ఓం నమశ్శివాయ, కుమార్ యాదవ్, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, రేలంగి బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ప్రాంగణంలో మాక్ డ్రిల్
### - డిఆర్ఓ వెంకట్రావు



**కాకినాడ,మేజర్‌న్యూస్** : భవనాలు కూలడం, అగ్ని ప్రమాదాలు వంటి విపత్తులను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా రక్షణ, సహాయ యంత్రాంగ సంసిద్దత పరిశీలనకు ఈ నెల 16వ తారీఖు ఉదయ కలెక్టరేట్ ప్రాంగణంలో మాక్ డ్రిల్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా రెవెన్యూఅధికారి జె.వెంకట్రావు తెలియజేశారు. మంగళవారం సాయంత్రం డిఆర్ఓ చాంబరులో జిల్లా ఎమర్జెన్సీ ఆపరేషన్స్ కమిటీ సమావేశం జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట్రావు అధ్యక్షతన జరిగింది.సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విపత్తుల నియంత్రణ సంస్థ సూచనల కనుగుణంగా శత్రుదాడుల వల్ల గాని, ఆకస్మికంగా గాని భవనాలు కుప్పకూలడం, అగ్ని ప్రమాదాలు జరిగితే సివిల్ డిఫెన్స్ ప్రిపేర్డ్ నెస్ వ్యవస్థ ద్వారా పౌర రక్షణకు తక్షణం స్పందించేందుకు వివిధ శాఖల సమన్వయంతో డిస్ట్రిక్ట్ ఎమర్జెన్సీ ఆపరేషన్స్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రెవెన్యూ, అగ్నిమాపక, వైద్య ఆరోగ్యం, రవాణా, పౌరసరఫరాలు, విద్యుత్, పశుసంవర్ధన, పంచాయితీ, విద్యా శాఖల సమన్వయంతో ఈ డిఈఓసి పనిచేస్తుందని, విపత్తు సమయాల్లో చేపట్టవలసిన ప్రామాణిక రక్షణ, సహాయక చర్యలను ఆయా శాఖలకు నిర్ధేశించడం జరిగిందన్నారు. ఈ మేరకు భవనాలు కూలడం, అగ్ని ప్రమాదాలు జరిగినపుడు తక్షణ స్పందించడంలో డిఈఓసి సమర్ధత, సంసిద్దతలను పరిశీలించేందుకు ఈ నెల 16వ తేదీ ఉదయం 11 గంటలకు కలెక్టరేట్ ప్రాంగణంలో సమన్వయ శాఖల ఆధ్వర్యంలో మాక్ డ్రిక్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నమని డిఆర్ఓ తెలియజేశారు. మాక్ డ్రిల్‌లో భాగంగా నిర్వహించే వివిధ అంశాలపై ఆయా శాఖలకు ఆయన సూచనలు జారీ చేసారు. మాక్ డ్రిల్‌లో పరిశీలించిన అంశాల ఆధారంగా రక్షణ, సహాయ వ్యవస్థలను మరింత సుదృఢం చేయడం జరుగుతుందని డిఆర్ఓ తెలిపారు.ఈ సమావేశంలో కాకినాడ ఆర్డిఓ ఎస్.మల్లిబాబు, డిఈఓసి నోడల్ అధికారి, లాండ్ ప్రొటెక్షన్ సెల్ ఎస్డిసి డి.భారతి, జిల్లా అగ్నిమాపక అధికారి పివిఎస్ రాజేష్, ఎస్డిఆర్‌ఎఫ్ ఎస్ఐ యు.ఆంజనేయస్వామి, డిటిసి కె.శ్రీధర్, ఇతర సమన్వయ శాఖల అధికారులు పాల్గొన్నారు.